## నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

హైదరాబాద్, నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాతబస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు-చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు- స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :153 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 21-08-2025 | పేజీలు:4 వెల: 2.00


## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం నివాళులు!



హైదరాబాద్, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనను స్మరించుకుంటున్నారు ప్రజలు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సచివాలయం ముందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి. దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు అర్పించారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా తీర్చిదిద్దిన మహానేత రాజీవ్ గాంధీ” అని పేర్కొన్నారు. అలాగే దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ, దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించా రన్నారు. పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని, కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అంటూ పేర్కొన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందని ఆయన అన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతాం. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏళ్లు నిండిన వారు శాసన సభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తాం. ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలి. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమన్నారు. ఇక ఢిల్లీలోని వీర్ భూమిలో రాజీవ్ గాంధీ సమాధి వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “రాజీవ్ గాంధీ తక్కువ కాలం ప్రధానమంత్రి పదవిలో ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థలో, సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. భారతదేశం ఆధునిక దిశగా సాగడానికి పునాదులు వేశారు” అని గుర్తుచేశారు. సద్భావన దివస్ సందర్భంగా పలువురు నేతలు రాజీవ్ గాంధీ సేవలను స్మరించి ఆయనకు నివాళులర్పించారు.

## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి.. పాకిస్థాన్‌పై భారత్ ఫైర్

న్యూఢిల్లీ, భారత్ (భారతదేశం) ఐక్యరాజ్యసమితి (UNO) భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్) వేదికగా దాయాది పాకిస్థాన్ (పాకిస్థాన్) పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. మహిళలపై హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉంది, అలాంటి దేశ మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించింది. ఇరుదేశాల సంఘర్షణ ప్రాంతంలో జరిగిన హింసాకాండ బాధితులకు సహాయం చేయడంలో పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ (అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్) అనవసరంగా కశ్మీర్ పని లేవనెత్తడంతో భారత్ ధీటుగా బదులిచ్చింది. భారత శాశ్వత ప్రతినిధి బృందం ఎల్డోస్ మాథ పున్నూస్ మాట్లాడుతూ.. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో పాకిస్థాన్ సైన్యం మహిళలపై జరిపిన అఘాయిత్యాలను గుర్తుచేశారు. ‘1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన శౌచాలయాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు. దాదాపు నాలుగు లక్షల మంది మహిళలు వారి అరాచకాలకు బలయ్యారు’ అని అన్నారు. ఆనాటి దుర్మార్గపు ధోరణి నేటికీ పాకిస్థాన్‌లో శిక్షార్హమైన రీతిలో నిరాటంకంగా కొనసాగుతోందని ఎల్డోస్. నేరాలకు పాల్పడుతున్న వారే నేడు ఇలాంటి న్యాయం గురించి ఆశ్చర్యంగా చూస్తున్నారు. వారి ద్వంద్వ నీతి, కపటత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయని పున్నూస్ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై కిడ్నాప్‌లు, బలవంతపు



మత మార్పిడులు, నివాస హింస, గృహ హింస నిరంతరం జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నివేదికలే ధ్రువీకరిస్తున్నాయని ఎల్డోస్ చెప్పారు. బలూచిస్థాన్‌లో మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ‘ఔరత్ మార్చ్’లో పాల్గొన్న వారిని సైతం బలవంతంగా మాయం చేయడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలను ఐరాస నివేదికలు ప్రస్తావించాయని ఎల్డోస్ పున్నూస్ సభ దృష్టికి తెచ్చారు. మానవ హక్కులపై కబుర్లు చెప్పే పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మహిళలు, మైనారిటీల భద్రతపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్..

న్యూఢిల్లీ, ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, రాజ్?నాథ్ సింగ్, జేపీ నడ్డా, అమిత్ షా, గడ్కరీ హాజరయ్యారు. నామినేషన్‌కు ముందు రాధాకృష్ణన్ పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ వ్యక్తుల విగ్రహాలను సందర్శించి నివాళులర్పించారు. ముందుగా మహాత్మాగాంధీ భారీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఇతర విగ్రహాలకు నమస్కరించారు. రాధాకృష్ణన్ తమిళనాడు ప్రాంత వాసి. కోయంబత్తూరు నుంచి రెండు సార్లు లోక్‌సభ ఎంపీగా గెలిచారు. పుదుచ్చేరిలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా.. జార?ండ్, తెలంగాణలో గవర్నర్‌గా పని చేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. అలాగే తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. అనూహ్యంగా రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి ఎంపిక చేసింది. ఎన్నికల్లో విజయం సాధిస్తే.. పూర్తి కాలంగా ఉపరాష్ట్రపతిగా కొనసాగుతారు. ఇక మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాధాకృష్ణన్‌ను మోడీ, కేంద్రమంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ సేవలను మోడీ ప్రశంసించారు. ఇక రాధాకృష్ణన్ గెలిచేందుకు



లోక్‌సభలో.. రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ ఉంది. ఇక ఇండియా కూటమి అభ్యర్థిగా తెలంగాణ వ్యక్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. గురువారం సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. జగదీప్ ధన్‌ఖర్ అనూహ్యంగా జూలై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేసినట్లు ప్రకటించారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికలు అనివార్యమయ్యాయి.

## మార్లవాయి గూడెంలో మంత్రి జూపల్లి బస





ఆదిలాబాద్ : వరద ప్రాంతాల పరిశీలనకు నిన్న వచ్చిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మికంగా గిరిజన విద్యార్థులతో కలిసి హాస్టల్లో నిద్రించాలని తలుపు తట్టింది. తక్షణమే షెడ్యూల్ మార్చుకొని కొమరం భీం జిల్లా జైనూరు మండలం మార్లవాయి చారిత్రక గిరిజన గూడెం కు వెళ్లారు. అక్కడే హాస్టల్ లో పిల్లలతో కలిసి అక్కడే నిద్రించడంతో అధికార యంత్రాంగంలో అలజడి రేపింది. బుధవారం ఉదయమే నిద్రలేచిన మంత్రి అక్కడే కాలకృత్యాలు తీర్చుకొని హాస్టల్ పిల్లలతో ముచ్చటిస్తూ, సమస్యలపై ఆరాతీస్తూ గిరిజన హాస్టల్ లోనే కలెక్టర్ వెంకటేష్ దుత్రే, ఎమ్మెల్యే వెడమ బొజ్జు , మాజీ మంత్రి ఐక్యరెడ్డితో కలిసి అల్పాహారం చేశారు.

### చారిత్రక నేపథ్యం ఉన్న గ్రామం మార్లవాయి..

మార్లవాయి గ్రామానికి చారిత్రక నేపథ్యం ఉంది. ఆ గ్రామంలో బస చేసిన ఆయన బుధవారం ఉదయం గిరిజనులతో మమేకమై ఇక్కడే కాలం చేసిన మానవ పరిణామ శాస్త్రవేత్త హైమన్ డార్ఫ్ సమాధి వద్ద మంత్రి నివాళు లర్పించారు. ఆస్ట్రేలియా నుండి ఈ జిల్లాలో గిరిజనుల స్థితిగతులపై పరిశోధనలు చేసిన హైమన్ డార్ఫ్ సేవలను మంత్రి స్మరించుకున్నారు. తమ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తూ 40శాతం డైట్ చార్జీలు పెంచి పోషక విలువలతో కూడిన భోజనం అందిస్తున్నామని మంత్రి జూపల్లి అన్నారు.

### సంక్షేమ హాస్టళ్లలో సంస్కరణలు తీసుకొచ్చాం

సంక్షేమస్తు గృహాల్లో సంస్కరణలతో తీర్చిదిద్దింది తమ ప్రభుత్వమేనని మంత్రి జూపల్లి చెప్పుకొచ్చారు. అనంతరం కెరమెరి మండలం రాజురా వద్ద వరద తాకిడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పంట ముంపు బాధితుల సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట ఎస్పీ కాంతిలాల్ సుభాష్, మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి



తిమ్మాపూర్, ఆగస్టు20 : కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో రైతులకు సరిపడా యూరియాను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. యూరియా కొరతను నిరసిస్తూ మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో సొసైటీ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం రాజీవ్ రహదారిపై రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారని, ఉదయం నుంచి రాత్రి వరకు చెప్పులను క్యూ లైన్ లో పెట్టి నిల్చుంటున్నారని, అయినా రైతులకు యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ముందుచూపుతో రైతులకు యూరియా కొరత లేకుండా చూశారని, సాగునీటిని సైతం అందించారని పేర్కొన్నారు. మళ్లీ గతంలో మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీటి కొరత, యూరియా కొరత ఏర్పడుతుందని, రైతులు అరిగోస పడుతున్నారని ఆయన అన్నారు. సొసైటీ చైర్మన్ లను చేర్చుకున్న ఎమ్మెల్యే నారాయణ యూరియాను ఎందుకు అందించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ప్రతిరోజు ముట్టడిస్తామని రసమయి బాలకిషన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, గంప వెంకన్న, పాశం అశోక్ రెడ్డి, సాయిల్ల కొమురయ్య, నాయకులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల లైసెన్స్‌లపై ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 20: తెలంగాణలో మద్యం షాపుల లైసెన్స్ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ రేవంత్ సర్కార్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో జనాభా ప్రాతిపదికన లిక్కర్స్ షాప్స్‌కు లైసెన్స్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఐదు వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో వైన్స్ షాపు లైసెన్స్ ఫీజు రూ. 50 లక్షలుగా ఖరారు చేసింది. ఇక ఐదు వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే.. రూ. 55 లక్షలు, అలాగే 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే రూ. 60 లక్షలు, లక్ష జనాభా నుంచి ఐదు లక్షల జనాభా ఉంటే.. రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైగా ఉన్న ప్రాంతాల్లో రూ. కోటి పది లక్షల లైసెన్స్ ఫీజు కింద చెల్లించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో మద్యం షాపుల లైసెన్లులు ముగియనున్నాయి.



వచ్చే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అబ్కారీ శాఖ ముందుగానే కసరత్తు చేపట్టింది. అందులోభాగంగానే ఈ లైసెన్స్ ఫీజును నిర్ణయించింది.

## గోదావరిఖనిలో హైడ్రా తరహాలో కూల్చివేతలు

గోదావరిఖని: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ‘ఆపరేషన్ పోచమ్మ మైదాన్’ రణరంగంగా మారింది. బుల్డోజర్లు ఒకటెనుక మరొకటి దూసుకొచ్చి.. హైడ్రా తరహాలో వ్యాపారులు, ప్రజలు చూస్తుండగానే భవనాలను నేలమట్టం చేశాయి. నగరం నడిబొడ్డున మంగళవారం జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని రామగుండం నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా 39 గుంటల స్థలంలో ఉన్న భవనాలను వివాదాస్పదమైనవిగా పేర్కొంటూ మున్సిపల్ అధికారులు కూల్చివేతకు ఆరు ఎక్స్‌కవేటర్లను రంగంలోకి దింపారు. వ్యాపారులు అడ్డుకునే యత్నం చేయగా ఖని వన్‌టౌన్ పోలీసులు భారీగా మోహరించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న సామగ్రిని సంబంధిత వ్యాపారులు బయటకు తీసుకువెళుతుండగానే మరోవైపు బుల్డోజర్లు 20కి పైగా భవనాలను కూల్చివేశాయి. ఈ విషయమై రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీని వివరణ కోరగా.. పోచమ్మ మైదానంలోని సింగరేణి సంస్థ పరిధికి చెందిన 39 గుంటల స్థలంలో ప్రైవేట్ నిర్మాణాలను తొలగించాలని కోరడంతోనే ఈ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. 20 ఏండ్ల క్రితం గోదావరిఖనికి చెందిన ఏడుగురు వ్యక్తులు పోచమ్మ మైదానంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని,



సింగరేణి సంస్థ నోటీసులు జారీ చేసింది. దీంతో సదరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆ స్థలంపై సమగ్ర సర్వేకు ఆదేశాలు జారీ చేయగా, సోమవారం అధికారులు ఇరు పార్టీల సమక్షంలో సర్వే చేసి వెళ్లారు. ఈ క్రమంలోనే సింగరేణి, రామగుండం కార్పొరేషన్ అధికారులు భవనాల తొలగింపునకు ఉపక్రమించారు.

## యూరియాపై ఫలించిన ఎంపీల పోరాటం



హైదరాబాద్, ఆగస్ట్ 20: రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

**గురువారం 21-08-2025**

# పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ముంచనున్న ట్రంప్ సుంకాలు

ట్రంప్ సుంకాల బాదుడు గురించి మీడియా అదేదో మామూలుగా జరిగే వ్యవహారమే అన్నట్టు యథాలాపంగా చర్చిస్తోంది. ఆ సుంకాల విధింపు ఏ ప్రత్యేక నేపథ్యంలో జరుగుతోందో దానిని పట్టించుకోవడం లేదు. ఇప్పుడు తాను పెంచిన సుంకాల ద్వారా సమకూరే అదనపు ఆదాయాన్ని ఉపయోగించి అమెరికా అదనపు సరుకులను గాని సేవలను గాని కొనుగోలు చేయబోవడం లేదు. దాని గురించి దిగువ వివరిస్తాను. ట్రంప్ పెంచిన సుంకాల ప్రభావం వలన ఇంతవరకూ అమెరికాకు తమ దేశాల సరుకులను ఎగుమతి చేస్తున్న దేశాలు ఇకపైన అదే మోతాదులో ఎగుమతి చేయలేవు. ఆ యా దేశాలు ఎంత మేరకు ఎగుమతి మార్కెట్లను కోల్పోయాయో ఆ మేరకు తమ తమ దేశాల్లో అంతర్గత మార్కెట్లను ఇప్పుడు విస్తరించేలా చర్యలు తీసుకోలేవు. అలా చేయాలంటే ఆ దేశాల ప్రభుత్వాలు అదనపు వ్యయాన్ని చేయాలి. అందుకోసం తమ బడ్జెట్ లో ద్రవ్యలోటునైనా పెంచాలి లేదా తమ దేశాలలోని ధనవంతుల మీద అదనపు పన్నులనైనా వేయాలి. ఈ రెండింటిలో ఏది చేసినా అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి ఆమోదయోగ్యం కాదు. ఇప్పుడు ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలను ధిక్కరించగల స్థితిలో ఈ దేశాలు లేవు. అమెరికా చేపట్టిన 'రక్షణాత్మక' చర్యల ఫలితంగా మొత్తంగా ప్రపంచ స్థూల డిమాండ్ కుదించుకుపోతుంది. దాని వలన ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరమౌతుంది. ట్రంప్ సుంకాలు అమెరికాలో దేశీయ ఉత్పత్తుల మోతాదును కొంతవరకూ పెంచవచ్చు. దాని ఫలితంగా కొంత ఉపాధి కల్పన అక్కడ జరగవచ్చు. కాని అమెరికాతో సహా మొత్తం ప్రపంచ దేశాలన్నింటినీ కలిపి చూసినప్పుడు స్థూల ప్రపంచ డిమాండ్ ముడుచుకుపోతుంది కనుక ప్రపంచ ఆర్థిక సంక్షోభం మరింత ముదిరిపోతుంది. ఈ ప్రపంచ స్థూల డిమాండ్ ఏ విధంగా ట్రంప్ సుంకాల పర్యవసానంగా పడిపోతుందో ఇప్పుడు చూద్దాం.ఏదైనా ఒక దేశం తాను దిగుమతి చేసుకునే సరుకుల మీద సుంకాలను పెంచినప్పుడు అలా దిగుమతయ్యే సరుకుల రేట్లు ఆ దేశంలో పెరుగుతాయి. అదే మోతాదులో ఆ దేశంలోని వేతనాలు మాత్రం పెరగవు. అందుచేత దిగుమతి చేసుకునే బదులు తమ దేశంలోనే ఆ సరుకులను ఉత్పత్తి చేయడానికి కొంత ప్రయత్నం జరుగుతుంది. దిగుమతి సుంకాలను పెంచినంత మాత్రాన అన్ని దిగుమతులూ నిలిచిపోవు, కొన్ని సరుకుల దిగుమతులు మాత్రం నిలిచిపోతాయి. సుంకాలు పెంచిన అనంతరం కూడా దిగుమతయ్యే సరుకుల మీద వసూలు చేసే అదనపు సుంకాల వలన ఆ సరుకుల రేట్లు పెరుగుతాయి. వాటిని కొనుగోలు చేసేవారిలో అత్యధికులు శ్రామిక ప్రజలే. అంటే దిగుమతులమీద అదనపు సుంకాలను విధించినందు వలన ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. అదే సమయంలో శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి ఆమేరకు పడిపోతుంది.ప్రభుత్వానికి అదనపు సుంకాల ద్వారా సమకూరే ఆదాయాన్ని గనుక ఆ ప్రభుత్వం తిరిగి ఖర్చు చేసేస్తే, అప్పుడు ప్రభుత్వ, శ్రామిక ప్రజానీకపు ఖర్చు కలిపి లెక్కించినప్పుడు తేడా రాదు. సుంకాల పెంపుకు ముందు ఉన్నట్టే ఇప్పుడూ ఉంటుంది. ప్రభుత్వం కనుక అలా ఖర్చు చేయకపోతే, అప్పుడు శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిన మేరకు ఆ దేశపు స్థూల డిమాండ్ తగ్గుతుంది. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ అదనపు సుంకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ఖర్చు చేయబోవడం లేదు. అందుచేత అమెరికాలో స్థూల డిమాండ్ తగ్గుతుంది.ప్రస్తుతం ట్రంప్ అమెరికన్ బడా సంపన్నులకు భారీగా పన్ను రాయితీలను ప్రకటిస్తున్నాడు. ఇప్పుడు అదనపు సుంకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆ రాయితీల నిమిత్తం ఖర్చు చేయబోతున్నాడు. అంటే ఈ ఆదాయం బడ్జెట్ ద్రవ్యలోటును తగ్గించడానికి వాడతారే తప్ప ప్రభుత్వ ఖర్చును పెంచడానికి మాత్రం కాదు. అంటే అమెరికా దిగుమతి సుంకాలను పెంచి ఆర్జించే ప్రతీ డాలరూ ఆ మేరకు అమెరికాలో స్థూల డిమాండ్ను తగ్గించి వేస్తుంది. అమెరికాలో తగ్గే డిమాండ్ను భర్తీ చేయడానికి ప్రపంచంలో మరే దేశంలోనైనా ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతారా అంటే అదీ సాధ్యం కాదు. అందుచేత మొత్తంగా ప్రపంచాన్ని ఒక యూనిట్గా తీసుకున్నప్పుడు స్థూల డిమాండ్ స్థాయి దిగజారిపోతుంది. దాని ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక మాంద్యం మరింత తీవ్రంగా మారుతుంది.అమెరికాలో దేశీయంగా ఉత్పత్తులు కొంతమేరకు పెరగవచ్చు. దిగుమతులు తగ్గుతాయి కనుక అందులో కొంతమేరకైనా అమెరికా భర్తీ చేసుకోడానికి ఆ విధంగా దేశీయ ఉత్పత్తి పెరగవచ్చు. కాని అది అక్కడ తగ్గిపోయే దిగుమతుల కన్నా ఎక్కువగా ఏమీ పెరిగిపోదు. అమెరికాలో మాంద్యం కొంత తగ్గుముఖం పట్టొచ్చు కాని ప్రపంచం మొత్తంగా చూసుకున్నప్పుడు ఆర్థిక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టక తప్పదు. ఇప్పుడు అమెరికా అనుసరిస్తున్న విధానం వలన అమెరికాలో కొంత ఉపాధి కల్పన జరగొచ్చు కాని ఇతర దేశాల్లో నిరుద్యోగం పెరుగుతుంది. అంటే అమెరికా తన నిరుద్యోగాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోందన్నమాట. నిజానికి ఇది కేవలం అంతవరకే పరిమితం కాదు కూడా. ఉదాహరణకు అమెరికా సుంకాలను పెంచిన ఫలితంగా, దిగుమతులు తగ్గి, వాటిని భర్తీ చేయడానికి తన దేశంలోనే వాటిని ఉత్పత్తి చేయడానికి పూనుకుందనుకుందాం. అప్పుడు అమెరికాలో పెరిగే ఉత్పత్తి 100 పాయింట్లు ఉంటే, తక్కిన ప్రపంచంలో తగ్గిపోయే ఉత్పత్తి 100కే పరిమితం కాదు. అది 120 లేదా 150 పాయింట్లు దాకా ఉంటుంది. అందుచేత వాస్తవానికి అమెరికాలో ఉత్పత్తి కార్యకలాపాలు పెరిగిన మేరకు మించి ప్రపంచం మొత్తం మీద తగ్గుదల ఉంటుంది.అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా మరికొన్ని దేశాలు తమ సుంకాలను కూడా పెంచవచ్చు. కాని అలా పెంచినంత మాత్రాన ప్రపంచ స్థూల డిమాండ్ తగ్గుదల నిలిచిపోదు. ఈ దేశాలన్నీ దాదాపుగా నయా ఉదారవాద చట్రానికి లోబడే వ్యవహరిస్తున్నాయి. అవి తాము పెంచిన సుంకాల వలన వచ్చిన అదనపు ఆదాయాలను ద్రవ్య లోటును తగ్గించుకోడానికే మళ్ళిస్తాయి. లేకపోతే, తమ దేశాల్లోని సంపన్నులకు మరింత రాయితీలను కల్పిండానికి ఖర్చు చేస్తాయి. అంతే తప్ప దేశీయ డిమాండ్ ను పెంచేలా ఖర్చు చేయవు. ఆ దేశాలలో అటు దేశీయ కార్మికుల కొనుగోలుశక్తీ పడిపోతుంది (ఎగుమతులు తగ్గిపోయి ఉపాధి తగ్గినందువలన). ఇటు దేశీయ వ్యయమూ పెరదు. దాని ఫలితంగా ప్రపంచ స్థూల డిమాండ్ మరింత పడిపోతుంది. ప్రతీకార సుంకాల విధింపు ద్వారా ఆ యా దేశాలు తమ అమెరికా ఎగుమతులను తగ్గించుకుని ఆ మేరకు ఉత్పత్తిని దేశీయ మార్కెట్ లోకి మళ్ళించగలుగుతాయేమో కాని ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ మొత్తం మీద చూసినప్పుడు మాత్రం డిమాండ్ తగ్గిపోయి నయా ఉదారవాద ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరం కాక మానదు.ప్రస్తుతం మీడియాలో జరుగుతున్న చర్చ అంతా డిమాండ్ను అమెరికా నుండి దేశీయంగా మళ్ళించడం అన్న అంశం మీదనే సాగుతోంది తప్ప ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ మొత్తంగా ఏం కానున్నది అన్న దాని మీద లేదు.

# పెను విపత్తులపై పాలకుల మొద్దునిద్ర



న్యూఢిల్లీ,మేఘ విస్ఫోటాలు, మెరుపు వరదలు.. ఇటీవలి కాలంలో తరచూ వినబడుతున్న మాటలివి. కుండపోత వర్షాల గురించే తప్ప, వీటి గురించి ఐదారేళ్ల కిందటి వరకూ ఎవరికీ అంతగా తెలియదంటే అతిశయోక్తి కాదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర పర్వత పంక్తుల్లోనూ ఈ మధ్యకాలంలో తరచూ చోటు చేసుకుంటున్న ఈ తరహా ప్రకృతి వైపరీత్యాలు వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. మొన్న సంభవించిన మెరుపు వరదల్లో జమ్ము కశ్మీర్ లోని చిసోటీ అనే కుగ్రామం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పటికి 65మంది గల్లంతు కాగా, మరో వందమంది జాడ తెలియడం లేదు. ఇక్కడ మేఘ విస్ఫోటం జరిగిన సమయంలోనే, సరిహద్దులకు ఆవలివైపు పాకిస్తాన్ లోని ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్ లో పది గ్రామాలను భారీ వరదలు ముంచెత్తాయి. మూడువందల మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయారు.ఇల్లూవాకిలీ కోల్పోయి అధిక శాతం మంది నిరాశ్రయులయ్యారు. ఇదంతా జరగడానికి పది రోజుల ముందు ఉత్తర కాశీని సైతం మేఘ విస్ఫోటం వణికించింది. గంగోత్రికి వెళ్లే మార్గంలోని ధరాలీ అనే గ్రామాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. యాభైమంది దుర్మరణం పాలు కాగా, వందలాది మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. నేపాల్ కూడా తరచూ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతూ ఉండటం వింటూనే ఉన్నాం. సరిగ్గా ఏడాది క్రితం కేరళలోని వయనాడ్ లో పశ్చిమ కనుమలకు సమీపాన ఉన్న గ్రామాలపై కొండ చరియలు విరిగిపడి వందలాది మంది దుర్మరణం పాలైన సంఘటన గుర్తుండే ఉంటుంది. ఇదంతా చూస్తుంటే మంచుకొండలు, పర్వత పరిసర ప్రాంతాలు తరచూ మేఘవిస్ఫోటానికి, వరదలు, వర్షాల తాకిడికి గురవుతున్నట్లు అర్థమవుతుంది.దీనికంతటికీ కారణం వాతావరణ మార్పులేనని నిపుణులు చెబుతున్న మాటలు కొట్టిపారేయడానికి వీలు లేదు. అడవుల నరికివేత, పట్టణీకరణ పేరిట రోడ్లు, భవంతుల నిర్మాణం ఊపందుకోవడంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది.ఏదైనా ఒక ప్రాంతంలో గంట వ్యవధిలో వంద మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం సంభవించడాన్ని మేఘ విస్ఫోటమని అంటున్నారు. నిజానికి ఈ తరహా కుంభవృష్టి హిమాలయ రాష్ట్రాలకు కొత్తేమీ కాదు. అయితే, ఇటీవలికాలంలో వాటి తీవ్రత, సంభావ్యత పెరగడమే ఆందోళనకరం. భారీ వర్షాలు కురవడానికి సముద్రాలు వేడెక్కడం, భూతాపం వంటి వాతావరణ మార్పులు కారణమవుతున్నాయి. హిందూ మహాసముద్రంలో చోటు చేసుకుంటున్న ఈ రకమైన మార్పుల వల్ల భారత్ సహా పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాలు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్నాయి.వరుసగా కొన్ని రోజులపాటు అసలు వర్షాలే లేకపోవడం, అకస్మాత్తుగా కొన్ని రోజులపాటు కుండపోత వర్షాలు కురవడం వంటి సంఘటనలకు భూతాపమే కారణమన్నది శాస్త్రవేత్తల అభిప్రాయం. వయనాడ్, ధరాలీ, చిసోటీ గ్రామాల్లో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు ఎన్నికలు, ఓట్ల చోరీ తాజా రాజకీయ పరిణామాల చాటున మరుగున పడిపోతున్నాయి. ఒకదాని వెంట ఒకటిగా సంభవిస్తున్న ఈ పెను ఉత్పాతాలపై దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం కనుగొనాలన్న చిత్తశుద్ధి రాజకీయ వర్గాలలో కరవవుతోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడం, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటిస్తే చాలునన్న ధోరణి పాలకులలో ప్రబలిపోతోంది. దేశవ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందో కళ్లకు కడుతూ గతంలోనే ఇస్రో లాండ్ స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా పేరిట డేటాబేస్ తయారు చేసింది.ఉపగ్రహాల ద్వారా అందుతున్న సమాచారమూ ప్రకృతి వైపరీత్యాల గురించి అప్రమత్తం చేస్తూనే ఉంది. వీటన్నింటినీ క్రోడీకరించి విపత్తుల నివారణ, నిర్వహణకు ఆయా రాష్ట్రప్రభుత్వాలతో కలసి విధివిధానాలను రూపొందించి, భవిష్యత్తులో మరింతమంది అమాయకులు బలికాకుండా కాపాడవలసిన బృహత్ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ప్రకృతి వైపరీత్యాలకు మనం పగ్గం వేయలేకపోవచ్చు. కానీ, వాటి ఉధృతి పెరిగేందుకు దోహదపడుతున్న మానవ తప్పిదాలను అరికట్టడం మన చేతుల్లోనే ఉంది. వాతావరణ నిపుణులు, ఇస్రో, ఖగోళ శాస్త్రవేత్తలు, విపత్తు నిర్వహణ విభాగపు అధికారులతో సంప్రదింపులు జరిపి, హిమాలయాలు, దేశంలోని ఇతర పర్వత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల రక్షణకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి ఓ పథకాన్నిరూపొందించడం అత్యంత ఆవశ్యకం. లేనట్లయితే, ఇలాంటి పెను ఉత్పతాలకు భవిష్యత్తులో మరిన్ని వందలాదిమంది అమాయకులు బలయ్యే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

# నాగా ఒప్పందంపై తాత్సారం దేనికి?

హైదరాబాద్,ఈశాన్య భారతంలోని నాగాలాండ్ లో తిరుగుబాటును పరిష్కరించేదిశగా 3015 ఆగస్టు 3న భారత ప్రభుత్వం, నేషనల్ సోషలిస్ట్ ఆఫ్ నాగలిమ్ మధ్య సంతకాలు జరిగిన ఫ్రేమ్ వర్క్ ఒప్పందం ఓ చరిత్రాత్మక ముందడుగు. భారతదేశంలో చాలా దీర్ఘకాలం పాటు సాగిన అంతర్గత సంఘర్షణల్లో ఒకటైన దీనికి శాంతియుత, సమగ్ర పరిష్కారాన్ని వాగ్దానం చేస్తూ, స్వతంత్ర ప్రతిపత్తి, నాగా గుర్తింపు డుమాండ్ల ను పురిష్కరించడం ఈ ఒప్పందం లక్ష్యం. అయితే, ఈ ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్, 2019 ఆగస్టు 5న జమ్మూకశ్మీర్ లో ఆర్టికల్ 370 తో కలిపి అమలు కాకపోవడం, ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక హోదాతో కూడిన ఒప్పందాలను గౌరవించడంలో భారత ప్రభుత్వం నిబద్ధత పై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.ఈ వ్యాసం నాగా ఫ్రేమ్ వర్క్ ఒప్పందం లో చిక్కులు, దాని అమలులో లోపాలు, ఆర్టికల్ 370 రద్దుతో దాని సంబంధాన్ని చర్చిస్తున్నది. భారతదేశంలోని సమైక్యవాదం, నమ్మకం, ప్రాంతీయ ఆకాంక్షలపై దాని ప్రభావాలను పరిశీలిస్తుంది. నాగా ప్రజలు ప్రత్యేక చరిత్ర, గుర్తింపును గుర్తించడం, సార్వభౌమాధికారం కోసం డిమాండ్లతో 1940 నుంచి నాగా తిరుగుబాటు భారతదేశానికి ఓ ముఖ్యమైన సవాల్ గా నిలిచింది. అత్యంత ముఖ్య నాగా తిరుగుబాటు గ్రూప్ లలో ఒకటైన ఎన్ఎస్సిఎన్ -ఐఎంతో భారత ప్రభుత్వం శాంతి చర్చలు జరిపింది. ఇది ముసాయిదా ఒప్పందంతో ముగిసింది. ఒప్పందంపై అట్టహాసంగా సంతకం చేశారు. ప్రధాని మోదీ దీనిని నాగాలాండ్ , విస్తృత ఈశాన్య ప్రాంతాలలో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం చేసే ఒక మైలురాయిగా అభివర్ణించారు.ఈ ముసాయిదా ఒప్పందం నాగాల ప్రత్యేక చరిత్ర, ఉనికిని గుర్తించింది. భాగస్వామ్య సార్వభౌమాధికారం ఆధారంగా, భారత ప్రభుత్వం, నాగా ప్రజల మధ్య పరస్పర సంబందాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించింది. ఈ ఒప్పందం లోని కచ్చితమైన వివరాలు బహిర్గతం కాలేదు. ముఖ్యమైన డిమాండ్లలో స్వయంప్రతిపత్తి, ప్రత్యేక నాగా రాజ్యాంగం, జెండా, నాగాలాండ్, మణిపూర్, అసోం, అరుణాచల్ ప్రదేశ్ లోని నాగా నివాస ప్రాంతాలను ఒకే పరిపాలనా సంస్థగా ఏకీకృతం చేయడం, ఉన్నాయి. దీనిని తరచుగా గ్రేటర్ నాగలిమ్ అని పిలుస్తారు. ఈ ఒప్పందం అహింస, నాగా ప్రజల ఆకాంక్షలను గౌరవించడానని కూడా వాగ్దానం చేసింది. ఒప్పందంపై ఎన్నోఆశలు ఉన్నా,దాని అమలులో పురోగతి నత్తనడకన సాగింది. ప్రభుత్వం, ఎన్ఎస్సీఎ-ఐఎం మధ్య అనేక రౌండ్ల చర్చలు జరిపాయి కానీ ప్రత్యేక జెండా, రాజ్యాంగం వంటి డిమాండ్లపై భిన్నాభి ప్రాయాల వల్ల చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది.ఒప్పందం స్ఫూర్తిని భారత ప్రభుత్వం నీరుగార్చిందని, నాగా గ్రూప్ ఆరోపించింది. నాగా డిమాండ్లను పొరుగు రాష్ట్రాల ప్రయోజనాలతో సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం పేర్కొంది. ఇది ఏదైనా ప్రాదేశిక నిర్మాణానికి వ్యతిరేకం అని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ఫెడరల్ విధానంలో మార్పు 2019 ఆగస్టు 5న భారతప్రభుత్వం జమ్మూకశ్మీర్ కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి హోదా కల్పించిన రాజ్యాంగం ఆర్టికల్ 370 ని రద్దుచేసింది. 1949లో అమలు చేయబడిన ఆర్టికల్ 370 కింద దేశ రక్షణ, విదేశాంగ విధానం, కమ్యునికేషన్లు మనహా, అంతర్గత వ్యవహారాలపై జమ్మూ కశ్మీర్ కు సొంత రాజ్యాంగం, జెండా, స్వయంప్రతిపత్తి కలిగి ఉండడానికి అనుమతించారు. రాష్ట్రపతి ఉత్తర్వు, 2019 జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలు ద్వారా జమ్మూకశ్మీర్ కు ప్రత్యేక హోదా రద్దయింది.రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. భారత రాజ్యాంగం పూర్తి పరిధిని ఈ ప్రాంతానికి విస్తరించారు. ఈ చర్యను భారతీయజనతాపార్టీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం జాతీయ సమైక్యత, ఆర్థికాభివృద్ధి, జమ్మూకశ్మీర్ లో టెర్రరిజాన్ని అరికట్టే దిశగా ఒక అడుగుగా సమర్థించింది. 370 రద్దుతో ఆర్టికల్ 35ఏ కూడా రద్దుచేసింది. ఇది ఆస్తి యాజమాన్యం, ప్రభుత్వ ఉద్యోగాలను జమ్మూకశ్మీర్ శాశ్వత నివాసితులకు మాత్రమే పరిమితం చేసింది. తద్వారా, ఈ ప్రాంతం భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల నుంచి పెట్టుబడులు, స్థిరనివాసాలకు అవకాశం కల్పించింది. 2023 డిసెంబర్ లో సుప్రీంకోర్టు ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ చెల్లుబాటును సమర్థించింది. ఆర్టికల్ 370 తాత్కాలిక నిబంధన అని ధ్రువీకరిస్తూ, 2024 సెప్టెంబర్ లోగా జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని భారత ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ రద్దు విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంది.ఇది జమ్మూ కశ్మీర్ రాజ్యాంగం, జెండా, ద్వంద్వ పౌరసత్వ చట్టాన్ని ముగించంది. ఈ ప్రాంతం చట్టపరమైన, పాలనా వ్యవస్థ



భారతదేశంలోని మిగిలిన ప్రదేశాలతో సమం చేసింది. ఆర్టికల్ 370 రద్దు ముసాయిదా ఒప్పందంపై నీలినీడలు కమ్మేసింది. ఎందుకంటే రెండూ ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి, ఫెడరల్ వాదం, ప్రత్యేక హోదా ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వ విధానం పలు ప్రశ్నలను లేవనెత్తాయి. ఆర్టికల్ 370 రద్దుకు దారితీసిన రాజకీయ కారణాలను పరిశీలిస్తే , ఫ్రేమ్ వర్క్ ఒప్పందం అమలు పట్ల అయిష్టత ఉద్భవించినట్లు కనిపిస్తోంది. ప్రాంతీయ పాలన కంటే, కేంద్రీకృత పాలన, ఏకీకృత జాతీయ చట్రం పట్ల ప్రాధాన్యత హెచ్చింది. నాగాలతో ప్రత్యేక సంబంధం అనే ముసాయిదా ఒప్పందం చేసిన వాగ్దానం, ప్రత్యేక జెండా, రాజ్యాంగాన్ని కలిగి ఉంటుంది.ఇది ఆర్టికల్ 370 కింద జమ్మూకశ్మీర్ లో అమలైన స్వయంప్రతిపత్తిని ధ్వనించింది. ఆర్టికల్ 370 రద్దు, జాతీయ సమైక్యతకు అడ్డంకిగా భావించిన, ప్రత్యేక హోదా ఏర్పాట్లను రద్దుచేయాలన్న భారత ప్రభుత్వం ఉద్దేశాన్ని సూచిస్తుంది. ఇది నాగా నాయకులలో ఆందోళనలను రేకెత్తించింది. లోపించిన విశ్వాసం, వాగ్దాన భంగం ఫ్రేమ్ వర్క్ ఒప్పందం అమలు చేయకపోవడం నాగా ప్రజలు ఇచ్చిన వాగ్దానాలను తప్పిందని భావించే ప్రమాదం ఉంది. నాగా గుర్తింపు, ఆకాంక్షలను గౌరవిస్తామని హామీ ఇచ్చి, ఓ ఒప్పందంపై సంతకం చేశారు. అది అమలులో పురోగతి లేకపోవడం పలు సందేహాలకు ఆజ్యం పోసింది. ఆర్టికల్ 370 రద్దు ఈ అపనమ్మకాన్ని మరింత పెంచింది. జమ్మూకశ్మీర్ కు సంబంధించిన వారి అనుమతి లేకుండా భారతప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేయగలిగితే, ఫ్రేమ్ వర్క్ ఒప్పందాన్ని కూడా రద్దుచేసే అవకాశం ఉందని నాగా నాయకులు వాదిస్తున్నారు.పొరుగు రాష్ట్రాల నుంచి నాగా నివాస ప్రాంతాలను అనుసంధించే గ్రేటర్ నాగలిమ్ డిమాండ్ ఒక ముఖ్యమైన అడ్డంకిగా మారింది. జమ్మూకశ్మీర్ ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా చేయడం, ఆర్టికల్ 370 రద్దు, పాలనా సరిహద్దులను మార్చడం, భారత ప్రభుత్వం వైఖరిని హైలైట్ చేసింది.దీంతో మణిపూర్, అసోం, ఇతర పొరుగు రాష్ట్రాలు గ్రేటర్ నాగలిమ్ కోసం భూ భాగాన్ని వదులు కోవడం పట్ల జాగ్రత్త వహించాయి. దీని వల్ల అవి స్వయం ప్రతిపత్తి కోల్పోతామనిభయపడుతున్నాయి. ఫ్రేమ్ వర్క్ ఒప్పందం పట్ల ప్రభుత్వం ఆచీ తూచీ వ్యవహరించడం, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ తర్వాత ఈ రాష్ట్రాలను అభిప్రాయాలను మన్నించాలన్న కేంద్రం కోరికను ప్రతిబింబిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు, ఫ్రేమ్ వర్క్ ఒప్పందంపై ఉదాసీనవైఖరి బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో కేంద్రీకృత పాలన వైపు విస్తృతమైన మార్పును ప్రతిబింబిస్తోంది. భారత రాజ్యాంగ చట్రంలోకి జమ్మూకశ్మీర్ ను విలీనంచేయడానికి ఆర్టికల్ 370 రద్దు చేసినా, ఈ ఫ్రేమ్ వర్క్ ఒప్పందం అమలుకు నాగాలకు కొంత స్వయం ప్రతిపత్తిని మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇది కేంద్రీకృత ఎజెండాకు విరుద్ధం కావచ్చు. ఈ ఒప్పందం అమలులో భారత ప్రభుత్వం సందేహాలకు పలు రాష్ట్రాలు కూడా ఇలాంటి డిమాండ్ చేసేలా ధైర్యం చేయవచ్చుననే భయాలు కారణం కావచ్చు.అమలు చేయకపోవడం వల్ల తలెత్తే చిక్కులు ఫ్రేమ్ వర్క్ ఒప్పందం అమలుచేయకపోవడంవల్ల చాలా నష్టాలు జరుగుతాయి. మొదటిది నాగాలాండ్ లో శాంతి ప్రక్రియ దెబ్బతింటుంది. తిరుగుబాటు కార్యకలాపాలు తిరిగి తలెత్తే అవకాశం ఉంది. ఒప్పందాన్ని గౌరవించకపోతే, 1997 నుంచి అమలులో ఉన్న కాల్పుల విరమణ విచ్ఛిన్నానికి దారి తీయవచ్చని నాగా గ్రూప్ హెచ్చరించింది.రెండోది ప్రభుత్వం పట్ల అణగారిన వర్గాల విశ్వాసం మరింత దెబ్బతింటుంది. వాగ్దాన భంగం, కేంద్రం పట్ల అపనమ్మకాన్ని మరింత పెంచుతుంది. ఆర్టికల్ 370 రద్దు జమ్మూకశ్మీర్ జనా భాలో చాలా వర్గాలను దూరం చేసింది.

# ఎరువు కరువు

న్యూఢిల్లీ,ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం 'డబుల్ ఇంజిన్' సర్కార్ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామం. ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను దిగ్గోసి, తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుంది. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించింది. గతేడాది అమ్మకాలపై పది శాతం కేటాయింపులు కత్తిరించింది. మన రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రంలో, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ అని పరవశించిపోతున్న టిడిపి కూటమి కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా తలాడించింది. ఎ.పి.కి చెందిన కేంద్ర మంత్రులు, ఎన్డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగలేదు. అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాననే జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ నోరు మెదపలేదు. వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు చోద్యంచూస్తూ తమది 'మంచి ప్రభుత్వం' అనడం సుతరాం నప్పదు.ఏటికేడు ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్న విషయం తెలియనిది కాదు. ఆ మేరకు కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే. 2024 ఖరీఫ్లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్కు పంటల సరళిలో చోటు చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి.ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం డిబిటి లెక్కలతో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. పిఎసిఎస్లు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చేరిన ఎరువులు స్థానిక అధికార కూటమి నేతల అదుపులోకి వెళుతున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ టైం గవర్నెన్స్లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి అవసరమైన ఎరువులను సాధించడమే సమస్యకు పరిష్కారం. శాస్త్రీయంగా రుజువుకాని, రైతులు ఇష్టపడని నానో ఎరువులను తిరస్కరించాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. సన్నద్ధతే ఎరువుల వెతల నుంచి అన్నదాతలకు ఉపశమనం.

# అసలు పనిచేస్తున్నాయా?

అమరావతి,తానేమీ చల్లబడి పోలేదు.. తనకు కోపం కూడా వస్తుంది.. తాను ఆగ్రహించగలను.. హూంకరించగలను.. నిప్పులు కురిపించగలను.. అని గుర్తు చేయడానికేనా అన్నట్లుగా చంద్రబాబునాయుడు అప్పుడప్పుడూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉంటారు.ఒకవైపు పరిపాలన భారం, సమీక్ష సమావేశాల్లో నిండా తలమునకలై ఉండే చంద్రబాబు.. పార్టీకి చేటు చేస్తూ ఉండే నాయకులు, ఎమ్మెల్యేల విషయంలో పరిస్థితి బాగా ముదిరేదాకా దృష్టి సారించలేకపోతున్నారు. తీరా దృష్టిసారించినా కూడా పెద్దగా ఫలితం కనిపించడం లేదు. 'ఊరుకునేది లేదు.. కఠిన చర్యలుంటాయి.. ఎంతటి వారైనా ఉపేక్షించను..' లాంటి స్టాక్ డైలాగులు చంద్రబాబునాయుడు వల్లిస్తుంటారే తప్ప.. ఆ తర్వాత.. వాటి ఫలితం ఎక్కడా కనిపించడం లేదు.. అనేది పార్టీ వర్గాల్లోనే వినిపిస్తున్న మాట. ఆ క్రమంలో ఇప్పుడు కూడా ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ, ప్రభుత్వం పరువును బజార్లో పెట్టేసేలా వ్యవహరిస్తుండగా వారి మీద కూడా చంద్రబాబు రంకెలు వేస్తున్నారు.ఒకవైపు ఆమదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే విషయాలతో వివాదాల్లోకి వచ్చారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ది ఇటీవలి కాలంలో వివాదస్పదం కావడంలో ఒక ప్రత్యేకమైన అధ్యాయం. అక్కడ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో ఆయనకు చాలా కాలంగా గొడవలున్నాయి. ఒకరి పరువు ఒకరు తీసుకునేలా.. ఇద్దరి అవినీతి బాగోతాలను, స్వాహా పర్వాలను మరొకరు మీడియా ముఖంగా బయటపెట్టుకుంటున్నారు. తద్వారా పార్టీ పరువు గంగలో కలిసిపోతోంది. ఒకరికొకరు తీవ్రస్థాయిలో సవాళ్లు విసురుకుంటున్నారు.దమ్ముంటే రాజీనామా చేసి రా.. నేను ఇండిపెండెంటుగా రంగంలో ఉంటా.. చేతనైతే నాతో గెలువు అంటూ మాజీ ఎమ్మెల్యే అంటున్నారు. ఇన్ని గొడవల మధ్యలో జూ.ఎన్టీఆర్ గురించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రసాద్ మెడకు చుట్టుకున్నాయి. జూ. ఎన్టీఆర్ ను అనడం అంటే.. కులపరమైన ఓటు బ్యాంకుతో పాటు, తమ పార్టీ ఓటు వ్యాంకు మీద ఖచ్చితంగా ప్రభావం చూపించే అంశం కావడంతో చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఊరుకోబోయేది లేదని హూంకరించారు.కానీ చాలా సందర్భాల్లో చంద్రబాబు ఇలా రంకెలు వేస్తున్నారే తప్ప ఫలితం ఉండడంలేదు. గతంలో మద్యం వ్యాపారాల సమయంలో కూడా.. సిండికేట్లు జరిగితే, మామూళ్లు తీసుకుంటూ తోలుతీస్తా అన్నారు. ఇవాళ లెక్కలు తీస్తే.. మద్యం సిండికేట్లనుంచి వాటాలు తీసుకోని తెదేపా ఎమ్మెల్యే ఒక్కరు కూడా లేరు. ఇసుక వ్యాపారాల్లో ట్రాక్టరు కు ఇంత అని లెక్కవేసి వసూళ్లు చేయని వారు లేరు.ఇవన్నీ పార్టీ పరవు తీసే వ్యవహారాలే. చంద్రబాబు గతంలో ఆగ్రహించిన వ్యవహారాలే. ఎవ్వరిలోనూ ఎలాంటి భయమూ రాలేదు, మార్పు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఇప్పుడు ఆయన వ్యక్తం చేస్తున్న ఆగ్రహానికైనా విలువ ఉంటుందా? పార్టీ ఎమ్మెల్యేలు దారిలోకి వస్తారా? అనేది పార్టీలోనే చర్చనీయాంశంగా ఉంది.

## ఓబుళాపురం మైనింగ్ కేసు

హైదరాబాద్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది.

# భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి

విజయవాడ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు- దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాలోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో-టె-త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందించింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృతంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 3.25 లక్షల క్యూసెక్కులగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరింది. అందులోభాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశాయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటైన్ చేస్తున్నట్లు- అధికారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు-.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ ఎ÷-లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ఇన్ ఎ÷-లో 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఎ÷-లో 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ-ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. స్పిల్ వే వద్ద 31.680 మీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310మీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు- అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మంత్రాలయం ఆలయం సమీపంలోని గంగమ్మ గుడి మెట్ల మీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు- చేశారు.

## అసలు లక్ష్యం అదేనా?

హైదరాబాద్,కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు, లోక్ సభలో, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నంత పనిచేశారు. ఆటం బాంబు పేలుస్తా అన్నారు. పేల్చారు. భారత ఎన్నికల సంఘం, ప్రధాని మోదీ, బీజేపీలతో కుమ్మక్కై,'ఓట్ల చోరీ' కి పాల్పడిందని ఆరోపించారు. ఆరోపించడమే కాదు, దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇవిగో ఆధారాలు అంటూ, పవర్ పాయింట్ ప్రెజెంటేషన', ద్వారా అవునా, నిజమా, నిజంగానే ఓటు చోరీ జరిగిందా, అనిపించేలా ప్రెజెంటేషన్ ఇచ్చారు. సంచలన వ్యాఖ్యలు, విమర్శలు చేశారు. అలాగే, కర్ణాటక రాజధాని బెంగుళూరులో మరో స్టేజి షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలు, అక్రమాల గురించి కొన్ని నిర్దిష్ట ఆరోపణలు చేశారు.అయితే ఆయన చేసిన 'నిర్దిష్ట' ఆరోపణల్లో, 'నిర్దిష్ట' నిజాలు ఉన్నాయా లేవా, అనేది నిగ్గు తేలాలంటే, రాహుల్ గాంధీ, తాను చేసిన ఆరోపణలను నిరూపించే సాక్ష్యాదారాలతో ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయాలని, ఎన్నికల సంఘం, కోరింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టోరల్ రూల్స్ 1960 లోని, రూల్ 20 (3)(%ఎ%) కింద, ప్రమాణం చేసి,అఫిడవిట్' దాఖలు చేయమని కోరుతూ,కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), కర్ణాటక చీఫ్ ఎలక్షన్‌ఆఫీసర్ ద్వారా,రాహుల్ గాంధీకి, వర్తమానం పంపింది. ఎదుకో ఏమో కానీ, రాహుల్ గాంధీ ప్రమాణ పత్రాన్ని ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు.అయితే. రాహుల్ గాంధీ చేసిన చేస్తున్న నిర్దిష్ట ఆరోపణల్లో నిజం ఉన్న లేకున్నా, ఆయన ప్రస్తావించిన ఎన్నికల అవకతవకలు జరగడమే లేదని అనుకుంటే అది అత్మవచనే అవుతుంది. నిజానికి, 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల మొదలు, 2024 సార్వత్రిక ఎన్నికల వరకు, పంచాయతీ మొదలు పార్లమెంట్ వరకు రాహుల్ గాంధీ ప్రస్తావించిన ఎన్నికల అక్రమాలు అవకతవకలు జరగని ఎన్నిక ఇంత వరకు జరగలేదు. ఎక్కడిదాకానో ఎందుకు, 2023లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన, తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో 22 లక్షల ఓట్లు రద్దయినట్లు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అనేక సందర్భాలలో ఆరోపించారు.ఆయన పోటీ చేసి, ఓడిపోయినా తుంగతుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలలోనూ పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ఓట్లు గల్లంతు అయ్యాయని దయాకర్' కోర్టుకు వెళ్లారు. ఆ కేసు ఇంకా ఇప్పటికీ నడుస్తోంది.

# జీఎస్టీ కొత్త రూపు




న్యూఢిల్లీ,ఎనిమిదేళ్ల క్రితం అమల్లోకొచ్చిన సరుకులు, సేవల పన్ను (జీఎస్టీ) ఎట్టకేలకు వచ్చే దీపావళి నాటికి కొత్త రూపాన్ని సంతరించుకోబోతోంది. మొన్న శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుపై నుంచి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ చల్లని కబురందించారు. 2016లో లోక్‌సభ 122వ రాజ్యాంగ సవరణను ఆమోదించి జీఎస్టీకి మార్గం సుగమం చేయటానికి ముందు పదిహేనేళ్లపాటు ఈ ఏకీకృత పన్నుల వ్యవస్థపై చర్చోపచర్చలు జరిగాయి. రాష్ట్రాలను ఒప్పించేందుకు అంతకు ముందున్న ఎన్డీయే సర్కారు, తర్వాత వచ్చిన యూపీఏ ప్రభుత్వం ఎడతెగని ప్రయత్నాలు చేశాయి. కానీ ఏకాభిప్రాయం కుదరలేదు. చివరకు 2017లో అమల్లోకి వచ్చినప్పుడు సైతం విపక్ష రాష్ట్రాలు రుసరుసలుపోయాయి. ఇంత పెద్ద సంస్కరణలో తన పాత్ర ఘనం అని చెప్పుకోవటానికైనా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగే ఉత్సవానికి వెళ్లాలని కాంగ్రెస్ అనుకుంది. కానీ చివరకు ముఖం చాటేసింది. జీఎస్టీ విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోలేదని, చిన్న వ్యాపారులూ వర్త కులూ దీనివల్ల అగచాట్లు పడతారని కారణాలుగా చూపింది. వామపక్షాలు సరేసరి. నిజాలు నిష్ఠూరంగానే ఉంటాయి. జీఎస్టీ రాకతో కేంద్రం విధిస్తున్న ఏడెనిమిది రకాల పన్నులు రద్దుకావటంతోపాటు రాష్ట్రాలు విధించే రకరకాల పన్నులకు స్వస్తి చెబుతామని, పన్ను వసూళ్లను హేతుబద్ధీకరిస్తామని అప్పట్లో ప్రకటించారు. ఇందువల్ల ఆదాయం కోల్పోతామన్న రాష్ట్రాల ఆందోళనను ఉపశమింపజేసేందుకు అయిదేళ్లపాటు ఆ లోటును పూడుస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో సమస్యలెలా వస్తాయో తెలియాలంటే ఇటీవల కర్ణాటకలో చిన్న వ్యాపారులు పడిన అగచాట్లను ప్రస్తావించుకోవాలి. వివిధ రకరకాల యాప్‌ల ద్వారా వినియోగ దారుల నుంచి చెల్లింపులు స్వీకరిస్తున్న తోపుడు బండి వ్యాపారులనూ, వీధుల్లో చిన్నా చితకా దుకాణాలు నడుపుకునేవారినీ లక్ష్యంగా చేసుకుని జీఎస్టీ నిబంధనలు ఉల్లంఘించారంటూ అక్కడి వాణిజ్య పన్నుల విభాగం 13,000 నోటీసులు జారీచేసింది. వీటికి ఏం జవాబివ్వాలో, ఎవరిని ఆశ్రయించాలో కూడా తెలియక, అందుకయ్యే ఖర్చు భరించలేక చాలామంది నగదు చెల్లించాలని వినియోగదారుల్ని కోరటం మొదలుపెట్టారు. వాజపేయి హయాంలో నాటి ఆర్థిక మంత్రి జశ్వంత్‌సింగ్‌కు సలహాదారుగా వ్యవహరించిన విజయ్ కేల్కర్ ఈ జీఎస్టీ ఆలోచనకు ఆద్యుడు. ఆయన ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ పలు దేశాల పన్ను వ్యవస్థలను అధ్యయనం చేసి దీన్ని రూపొందించింది. మధ్యతరగతి, అట్టడుగువర్గాలవారు పన్నుపోటు నుంచి ఉపశమనం పొందుతారని చెప్పింది. కానీ జరిగిందంతా వేరు. పరోక్ష పన్నులు చెల్లించేవారి నుంచి మరింత పిండుకోవడానికే జీఎస్టీ తీసుకొస్తున్నారని, ప్రత్యక్ష పన్నుల జోలికి వెళ్లాలన్న ఆలోచనే కేంద్రం చేయటం లేదని విమర్శలొచ్చాయి. 2018%-%19 ఆర్థిక సంవత్సరంలో రూ. 11.7 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లుండగా ఇప్పుడది దాదాపు రెట్టింప యింది. సగటున ప్రతి నెలా రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.కానీ సాధారణ వర్గాల అవస్థలు అంతకంతా పెరిగాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్‌ఎంఈ) పరిశ్రమలు, ఇంకా ఆ దిగువనుండేవారూ జీఎస్టీ కింద దాఖలు చేయాల్సిన రకరకాల పత్రాలు, వివాదాలు, ప్రభుత్వం నుంచి వెనక్కు రావలసిన సొమ్ము కోసం పడి గాపులు... వీటన్నిటితో విసిగిపోయారు. ఈ సంక్లిష్ట వ్యవస్థను సంతృప్తిపరిచే మార్గం దొరక్క అల్లాడిపోయారు. ఈ ప్రత్యక్ష పన్నుల వ్యవస్థ ద్వారా వసూళ్లు భారీగా పెరుగుతుంటే, ప్రత్యక్ష పన్నులు చెల్లించే కార్పొరేట్‌ల నుంచి రావాల్సిన ఆదాయం పడిపోవటం ఒక వైచిత్రి. 2023 %-%24లో వివిధ రకాల ప్రోత్సాహాల కింద దాదాపు లక్ష కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇచ్చామని ఇటీవల పార్లమెంటుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.జీఎస్టీ సరికొత్త రూపంలో రాబోవటం అన్ని వర్గాలకూ శుభవార్త. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతాలుగా ఉన్న నాలుగు స్లాబ్‌ల స్థానంలో ఇకపై రెండే... 5, 18 శాతాలు ఉంటాయని కేంద్రం చెబుతోంది. లగ్జరీ కార్ల వంటి విలాస వస్తువుల పైనా... పొగాకు, పాన్‌మసాలా, ఆన్‌లైన్ గేమింగ్ వంటి హానికారకాల పైనా మాత్రం 40 శాతం వరకూ ఉంటుంది. జీఎస్టీ వసూళ్లు స్థిరత్వంలో పడటం వల్ల సాధారణ ప్రజానీకాన్ని పన్నుపోటు నుంచి తప్పించాలని భావించినట్టు కనబడుతున్నా, ఇంతకాలమూ ఈ పరిధిలో లేని మద్యం, ఇంధనం వంటివాటిని చేర్చబోతున్నారని అంటున్నారు. సహజంగానే దీనిపై రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు. ఏదేమైనా ప్రపంచమంతటా ఒకరకమైన మాంద్యం అలుముకున్న వర్తమానంలో జీఎస్టీ సంస్కరణలు మన ఆర్థికవ్యవస్థకు ఊతాన్నివ్వగలవనీ, ఈ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలూ చాలావరకూ తగ్గుతాయనీ ఆశించాలి

# ఎన్నికల కమిషన్ తొండాట

హైదరాబాద్,రిఫరీ అంటే ఆటలో తటస్థంగా ఉండాలి. ప్రత్యర్థుల మధ్య సమాన దూరాన్ని పాటించాలి. నిష్పాక్షికంగా వ్యవహరించాలి. అప్పుడే అది ఆట అనిపించుకుంటుంది. రిఫరీపై ఏ మాత్రం సందేహాలు కలిగినా ఫలితంపై నమ్మకాలు సడలిపోతాయి. అప్పుడది ఆట కాదు, తొండాట అవుతుంది. ఇప్పుడు ఎన్నికల సంఘం అచ్చంగా తొండాట ఆడుతున్నదనే ఆరోపణలు అంతకంతకూ మిన్నుముట్టుతున్నాయి. ఒకప్పుడు టి.ఎన్.శేషన్ వంటి నిప్పులాంటి నిర్భీత అధికారుల నాయకత్వంలో ఈసీ కీర్తిప్రతిష్ఠలు ఉగ్గడించాయి. ప్రభుత్వాలను, పార్టీలను ఆయన గడగడలాడించిన సందర్భాలను కథలుకథలుగా చెప్పుకొంటారు. కానీ, ప్రస్తుత పరిస్తితుల్లో ఆ కీర్తి మసకబారుతున్నదనడం నిజానికి చిన్నమాటే అవుతుంది. మరీ ముఖ్యంగా బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం తీరు అనుమానాస్పదం అవుతున్నది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లేదా ప్రత్యేక ఉధృత సవరింపుల పేరిట చేపట్టిన ఓటరు సర్వే దేశవ్యాప్తంగా దుమారమే సృష్టించింది. 65 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం, అందుకు సరైన కారణాలు చూపలేకపోవడం ఇందుకు కారణం. చివరికి సుప్రీంకోర్టు ముందు చేతులు కట్టుకుని, వివరణలు ఇచ్చుకునే స్థాయికి ఒక రాజ్యాంగ సంస్థ పరిస్థితి దిగజారడం ఏ మాత్రం అభిలషణీయం కాదు. ఇది దేశ ప్రజాస్వామ్యాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. ఓట్ల గల్లంతుపై ఫిర్యాదు చేస్తే స్పష్టత ఇవ్వాల్సిందిపోయి ఎన్నికల సంఘం పెద్దలు రాజకీయ సవాళ్లకు తెగబడటం మరీ విడ్డూరం.సమస్య కేవలం బీహార్‌తోనే మొదలు కాలేదు. మహారాష్ట్రలో, అంతకుముందు హర్యానాలో జరిగిన ఎన్నికల అవకతవకలపై ఎందరికో అనుమానాలున్నాయి. ఏపీలో వైసీపీ కూడా ఈ వ్యవహారంపై ఆరోపణలు చేస్తున్నది. మహారాష్ట్రలో పార్లమెంటు ఎన్నికల్లో శివసేన కూటమికి ఎక్కువ ఓట్లు, సీట్లు వచ్చాయి. ఆ తర్వాత కొద్దికాలానికే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అంతా తారుమారై బీజేపీ కూటమి గెలిచింది. పోలైన ఓట్ల సంఖ్య విషయంలో ఈసీ కుప్పిగంతులపై చాలానే చర్చ నడిచింది. ఇక హర్యానాలో బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషించాయి. కానీ, ఆశ్చర్యకరమైన రీతిలో బీజేపీ గెలిచింది. ఈ అనుమానాలను నివృత్తి చేయడంలో ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైంది. ఈ ఘటనల క్రమం పాలక పక్షం చేతుల్లో ఎన్నికల సంఘం పావుగా మారిందనే విమర్శలకు తావిస్తున్నది. మోదీ సర్కారు హయాంలో జరిగిన రెండు ప్రధానమైన మార్పులు ఎంతో కీలకమైనవని చెప్పాలి. అందులో మొదటిది ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియను దెబ్బతీయడం. ఎంపిక కమిటీలో ప్రధాని, విపక్ష నేతతో పాటుగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఆ సూచనను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం సీజేఐ స్థానంలో హోంమంత్రిని చేర్చింది. ఇది ఎంపిక ప్రక్రియను నీరుగార్చటం తప్ప మరోటి కాదు. ఇందుకు సవరణ చట్టం తేవడం గమనార్హం. రెండోది, అదే సవరణ చట్టంలో ప్రధాన ఎన్నికల




కమిషనర్, ఇద్దరు కమిషనర్లపై సివిల్, క్రిమినల్ విచారణలు జరుపకుండా రక్షణ కల్పించడం. అంటే ప్రభుత్వం తమకు ఇష్టమైన వ్యక్తులను నియమించుకోవచ్చు, వారు ఏం చేసినా కేసులు పెట్టొద్దని చెప్పడం ద్వారా ప్రభుత్వం ఏం సాధించింది? ఈ వివాదాస్పద సవరణపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో ఎన్నికల వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించిన ఘనత మోదీ సర్కారుకే దక్కింది.రాజకీయ పార్టీల సందేహాలను నివృత్తి చేయడంలో ఎన్నికల కమిషన్ దారుణంగా విఫలమవుతుండటం కనిపిస్తూనే ఉంది. ఫలితంగా సంస్థ విశ్వసనీయతను కోల్పోతున్నది. కేంద్రంలోని సర్కారుకు ఈసీ 'జీ హుజూర్ జో హుకుం' అన్నట్టుగా తయారైంది. కేంద్ర పాలకపక్షం అవసరాలకు అనుగుణంగా పలు దశల పోలింగ్ తేదీలు ప్రకటించడం నుంచి ఈవీఎంల వాడకంపై పట్టుబట్టడం దాకా ఈసీ వ్యవహార శైలి స్వతంత్ర ప్రతిపత్తిని సూచించేలా ఉండటం లేదు. ఈవీంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఎందరో సాంకేతిక నిపుణులు రుజువు చేసినా వాటిని వదులుకునేందుకు ఈసీ ససేమిరా అనడం తెలిసిందే. ఇటీవల హర్యానాలో సర్పంచ్ ఎన్నికలకు వినియోగించిన ఈవీఎంలను సుప్రీంకోర్టు తెప్పించుకుని రిజిస్ట్రార్ ద్వారా ఓట్ల లెక్కింపు జరిపింది. గతంలో ఓడిన వ్యక్తి ఈ తనిఖీలో గెలిచినట్టు రుజువు కావడం ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నది. సూచనలైనా, ఫిర్యాదులైనా పాలక, విపక్షాల మధ్య వివక్ష పాటించడం ఈసీకి పరిపాటిగా మారింది. కారు గుర్తును పోలిన గుర్తులను అనుమతించవద్దని బీఆర్ఎస్ ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఈసీ తగిన రీతిలో స్పందించకపోవడమే ఇందుకు నిదర్శనం. గుర్తుల పితలాటకంతో ఓట్లు అటుఇటు కావడం తెలిసిందే. ఫిర్యాదులు చేస్తే ఎలాంటి తప్పులూ జరగలేదని బుకాయించడం, ఆపై ఫిర్యాదు చేసినవారే తప్పులు రుజువు చేయాలని దబాయించడం, అఫిడవిట్లు సమర్పించాలని బెదిరించడం ఈసీకి అలవాటుగా మారింది. ఓటర్ల జాబితాను సంస్కరించాల్సిందే. ఎవరూ కాదనరు. కానీ, అంతకుముందు ఎన్నికల సంఘాన్ని సంస్కరించాల్సి ఉంది.

# రైతుల ఆత్మఘోష.. తెలిసేదెప్పుడు?

హైదరాబాద్,'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదం పునాదిగానే తెలంగాణ ఉద్యమం ఉద్భవించింది. ఈ మూడింటి విషయమై ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదని గుర్తించిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమానికి నడుం కట్టారు. ఈ క్రమంలోనే అరువై ఏండ్ల కల ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ సాకారమైంది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం లాంటి బృహత్తరమైన ప్రాజెక్టును నిర్మించుకొని మన నీళ్లను మనం మలుపుకొన్నాం. కానీ తెలంగాణలో అధికారం మళ్లీ పరాయి ప్రతీపశక్తుల అధీనంలోకి వెళ్లింది. మళ్లీ నీళ్ల లొల్లి షురువైంది. కాళేశ్వరంపై కుట్రలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే నీళ్ల వాస్తవాలపై వరుస వ్యాసాలు నేటి నుంచి మీ కోసందేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సుమారు 25 ఏండ్ల తర్వాత నియమించిన ఇండియన్ ఇరిగేషన్ రెండవ కమిషన్ తమ రిపోర్టును 1972లో కేంద్ర ప్రభుత్వానికి అందించింది. అంటే, ఇది జరిగి యాభై ఏండ్లు దాటింది. ఈ అర్ధ శతాబ్దిలో సాగునీటిరంగం ఎన్నో కొత్త సవాళ్లను ఎదుర్కొన్నది. ప్రాజెక్టుల నిర్మాణంలో బెనిఫిట్-కాస్ట్ రేషియో (పెట్టుబడి విలువ-ప్రయోజనాల నిష్పత్తి) 1:1 కరువు ప్రాంతాల్లో ఉండాలని, ఇతర ప్రాంతాల్లో 1:1.5 ఉండాలని రెండవ కమిషన్ సూచించింది. ప్రభుత్వాలు ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టినా ప్రయోజనాలను అధికంగా ఆశించడంలో తప్పు లేదు. కానీ పర్యావరణంలో వచ్చిన మార్పులు ముఖ్యంగా గ్లోబల్ వార్మింగ్ వల్ల, వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా గతంలో రూపొందించుకున్న దేశ జల నియమాల్లో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. దేశంలో 140 మిలియన్ల హెక్టార్లలో సాగునీటి వసతి కల్పించగా దీనిలో 79 మిలియన్ హెక్టార్లకు మాత్రమే సాగునీరందుతున్నది. దీనిలో ఉపరితల నదీ, వర్షాధార జలాల ద్వారా సాగవుతున్నది 30 నుంచి 40 శాతం మాత్రమే. సుమారు 55 నుంచి 60 శాతం భూగర్భ జలాలపైనే ఆధారపడి సాగవుతున్నది.

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

వాషింగ్టన్,సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు- సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్ధదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కిందరద్దు చేసినట్లు- తెలిపారు. వీపాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

కాంగో,ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు- దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు- సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్షయంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు- నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత పజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు

విశాఖపట్నం,వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు- విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# పవన్ కళ్యాణ్‌పై పబ్లిసిటీ పిటిషన్లు వేస్తున్న మాజీ జగన్ ఆఫీసర్ !



అమరావతి,జగన్ రెడ్డి దగ్గర పని చేసి ఆయన చెప్పిందల్లా చేసి.. చివరికి అసెంబ్లీ టిక్కెట్టో.. పార్లమెంట్ టిక్కెట్టో ఇవ్వలేదని అలిగిన విజయ్ కుమార్ అనే మాజీ ఐఏఎస్ అధికారి పబ్లిసిటీ కోసం పాట్లు పడుతున్నారు. కోర్టుల్లో పిటిషన్లు వేస్తే పబ్లిసిటీ వస్తుందని పవన్ కల్యాణ్‌పై హైకోర్టులో ఓ పిటిషన్ పడేశారు. అదేమిటంటే.. హరిహరవీరమల్లు సినిమా ప్రచారానికి ప్రభుత్వ ధనం వాడుకున్నారట. ఎంత వాడుకున్నారు.. ఎలా వాడుకున్నారన్న వివరాలతో పిటిషన్ వేశారో లేదో కానీ.. పవన్ పై పిటిషన్ అనే సరికి..పబ్లిసిటీ వచ్చేసింది. పిటిషన్ లో ఆయన అదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లుగా.. ఏసీబీ, సీబీఐ, ఈడీ ఇలా దేశంలో ఉన్న దర్యాప్తు సంస్థలన్నింటి విచారణ కావాలన్నట్లుగా కోరిక వ్యక్తం చేశారు. కోర్టు రొటీన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసింది. అసలు పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు సినిమా ప్రచారానికి ప్రజాధనం ఎక్కడ వాడుకున్నారో చెప్పాల్సి ఉంది. ఈ విజయ్ కుమార్ జగన్ రెడ్డి సీఎం అయ్యాక.. చేసిన భజన వీడియోలు యూట్యూబ్ లో ఉంటాయి. ఇతను ఐఏఎస్సేనా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తారు కూడా.అమరావతిపై తప్పుడు నివేదికలు తీసుకు రావడంలో ఆయనదే కీలక పాత్ర. అమరారాజా కంపెనీ కాలుష్యం అంటూ ఫేక్ రిపోర్టులు తీసుకు వచ్చి పది వేల కోట్ల విలువైన పెట్టుబడుల్ని కూడా తెలంగాణకు తరిమేసిన రికార్డు ఆయనదే. అన్నీ చేసినా జగన్ చివరికి పట్టించుకోలేదు. అందుకే ఓ పాదయాత్ర చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. చివరికి ఓ పార్టీ పెట్టుకున్నారు. ఎక్కడ పోటీ చేశారో కూడా ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు మళ్లీ పబ్లిసిటీ కోసం పవన్ పై పిటిషన్లు వేస్తున్నారు. కనీసం మళ్లీ జగన్ పిలిచి ఓ వీరతాడు వేస్తాడని ఆశకావొచ్చు.

# చంద్రబాబు, జగన్, కేసీఆర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి...ఎందుకంటే?

హైదరాబాద్,విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం హర్షణీయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచే విధంగా తీసుకున్న నిర్ణయమని ముఖ్యమంత్రి తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎంలు కేసీఆర్ జగన్ , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కోరారు. కూటమి అభ్యర్థిగా తెలుగు వ్యక్తి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.రాజకీయలకు అతీతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. . రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు ముఖ్యమంత్రి అన్నారు.జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు, ప్రతినిధి కాదని



స్పష్టం చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఏ పార్టీతో సంబంధం, అనుబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహరిస్తారని సీఎం పేర్కొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డి, కేసీఆర్ మద్దతు ఇస్తారా?




హైదరాబాద్,ఉపరాష్ట్రపతి ఎన్నిక బీఆర్ఎస్‌కు కొత్త సమస్యను తీసుకొచ్చిందా? ఇండియా కూటమి అభ్యర్థికి కారు పార్టీ మద్దతు ఇస్తుందా? అనుహ్యంగా తెలంగాణ వ్యక్తిని నిలబెట్టేందుకు కారణమేంటి? ఈ నేపథ్యంలో కేసీఆర్ నిర్ణయం ఎలా ఉండబోతోంది? తెలంగాణ వ్యక్తికి మద్దతు ఇస్తారా? ఎన్డీయేకు మద్దతు ఇచ్చారా? ఇవే ప్రశ్నలు ఆ పార్టీ నేతలను వెంటాడుతున్నాయి.రాజకీయాల్లో జాగ్రత్తగా అడుగులు వేయాలి. లేకుంటే పార్టీ ఫినిష్ అవుతుంది. ఇప్పుడు అసలైన పరీక్ష బీఆర్ఎస్ పార్టీకి ఎదురైంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక కారు పార్టీకి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నచందంగా మారింది. ఎందుకంటే ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించింది బీజేపీ.ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు ప్రాంతీయ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఇప్పటికే వైసీపీ అధినేత జగన్, ఇంకా చాలామందికి బీజేపీ పెద్దలు ఫోన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ చేసినట్టు తెలుస్తోంది. కాకపోతే ఆ విషయం బయటకు తెలీకుండా జాగ్రత్త పడినట్టు ఆ పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.ఈ వ్యవహారంపై మంగళవారం ఢిల్లీలో ఇండియా కూటమి పార్టీలు భేటీ అయ్యాయి. తమిళనాడుకు చెందిన వ్యక్తిని నియమిస్తారంటూ తొలుత వార్తలు వచ్చాయి. కాకపోతే సీఎం స్టాలిన్ ఆ విషయంలో వెనక్కి తగ్గినట్టు తేలింది. ఈ క్రమంలో ఎవరైతే బాగుంటుందనే దానిపై పార్టీలో చర్చ జరిగింది. చివరకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బయటకు రావడం, కూటమి పార్టీలు ఓకే చేయడం, వెంటనే ప్రకటన రావడం చకచకా జరిగింది.మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు బయటకు రాగానే బీఆర్ఎస్ నేతలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఉన్నట్లుండి తెలంగాణకు చెందిన వ్యక్తిని ఎలా ఎంపిక చేశారంటూ చర్చించుకోవడం మొదలైంది. దీని వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ప్రమేయం ఉందని అంటున్నారు. లేకుంటే సడన్‌గా ఆయన పేరు తెరపైకి ఎలా వచ్చిందంటూ అప్పుడు ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు చర్చ మొదలైంది.ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎటువైపు అడుగులు వేయబోతోందనేది ఆసక్తికరంగా మారింది. దీంతో బీఆర్ఎస్ లోగుట్టు బయటపడడం ఖాయమని అంటున్నారు. స్థానిక వ్యక్తికి బీఆర్ఎస్ సపోర్టు చేస్తుందా? ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇస్తుందా? ఈ వ్యవహారం బీఆర్ఎస్‌కు మింగుడుపడడం లేదు.ఇండియా అభ్యర్థికి మద్దతు ఇవ్వకుంటే బీఆర్ఎస్ పార్టీ నైజం బయటపడుతుందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఎందుకంటే స్థానిక వ్యక్తిని ఇండియా కూటమి ఎంపిక చేయడం ఆషామాషీ విషయం కాదని అంటున్నారు. మరి కేసీఆర్ మదిలో ఏముందో? దీనిపై రేపో మాపో పార్టీ నేతలతో సమావేశం కానున్నారట కేసీఆర్.

# ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి. హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు-కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ,



కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్తు÷నై వారిచే ఏర్పాటు- చేసిన ప్రత్యేక కమిటీ- విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ-లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం



అమరావతి,పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కటటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# తంబళ్లపల్లిలో తమ్ముళ్ల కొట్లాట.. ఏం జరుగుతోంది ..!




చిత్తూరు :ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి నాయకుల మధ్య వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. గత ఎన్నికలకు ముందు తర్వాత కూడా ఈ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని సీనియర్ నాయకులు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతానికి తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి విజయం దక్కించుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికైనా టిడిపిని బలోపేతం చేయాలని వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ విజయం సాధించాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. గత రెండు నెలల కిందట జరిపిన చిత్తూరు పర్యటనలో నాయకులకు నిర్దేశం చేశారు.అప్పట్లో అందరూ సరైనని తలలు ఊపారు. కానీ, ఆ తర్వాత పరిణామాలు గమనిస్తే నాయకుల్లో మార్పు అయితే కనిపించలేదని స్పష్టంగా తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, ప్రస్తుతం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో పాటు పార్టీకి నష్టం కలిగించే విధంగా వీరు వ్యవహరిస్తుండడంతో సీనియర్ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఏదైనా చెప్పినా పార్టీ అధినేత తో వేము మాట్లాడుతామంటూ జయ చంద్రా రెడ్డి వర్గీయులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ తన ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారనే వాదన వినిపిస్తోంది. గత రెండు నెలల కిందట కూడా ఇరుపాక్షాల మధ్య తీవ్ర వివాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో సీఎం చంద్రబాబు పరోక్షంగా వారిని హెచ్చరించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తున్నారా తన్నుకుంటున్నారా అంటూ తీవ్రంగానే ప్రశ్నించారు. అయినా వారిలో మార్పు రాకపోగా మరింత వివాదాల దిశగా తమ్ముళ్లు పరుగులు పెడుతున్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వర్గీలపై జయ చంద్రారెడ్డి వర్గీయులు దాడి చేశారు.దీంతో నియోజకవర్గంలో టిడిపి రాజకీయాలు చాలా వేడెక్కాయి. ఒకరికి- ఒకరికి పడకపోవడం, ఒకరిపై ఒకరు వివాదాలు వచ్చేలా వ్యవహరించడం, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం అధినేత ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడంతో సీనియర్ నాయకులు ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే అన్ని సర్దుకుంటాయని త్వరలోనే చిత్తూరులో పర్యటిస్తానని ఇటీవల చంద్రబాబు సీనియర్ నాయకులకు సమాచారం అందించారు. కానీ, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు మరింత చేజారే అవకాశం ఉందన్నది సీనియర్ నాయకులు చెబుతున్న మాట.మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చంద్రబాబు చెబుతున్నప్పటికీ అటు శంకర్ యాదవ్ వర్గం కానీ ఇటు జయ చంద్రా రెడ్డి వర్గం కానీ కనీసం పట్టించుకోకుండా వ్యవహరించడం మరింత వివాదంగా మారుతోంది. విభేదాలు ఉండొచ్చు లేదా వ్యక్తిగత రాజకీయ కక్షలు ఉండొచ్చు కానీ పార్టీ పరంగా వారు ఈ విధంగా వ్యవహరించడంతో ఇబ్బందులు కొనితెచ్చుకున్నట్టు అవుతోందన్నది సీనియర్ నాయకులు చెబుతున్న మాట. ఇప్పటికైనా నాయకుల పనితీరు మారాలని పార్టీకి ప్రయోజనం కరంగా ఉండే విధంగా వ్యవహరించాలని సీనియర్లు సూచిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తెలంగాణ పోలీస్ శాఖలోకి ప్రైవేట్ వ్యక్తి..

హైదరాబాద్,అతడు ఎమ్మెల్యే కాదు. అధికార పార్టీ నాయకుడు అంతకన్నా కాదు. ఒకరకంగా రాజకీయ దళారి. అంటే అధికారంలో ఏ పార్టీ ఉంటే అక్కడికి వెళ్ళిపోతాడు. ఆ పార్టీ ముఖ్యులతో సంబంధాలు పెంచుకుంటాడు. వారి అవసరాలు తీర్చుతాడు. ఆ తర్వాత రంగ ప్రవేశం చేస్తాడు. ఆ తర్వాత తన టార్గెట్ ఫినిష్ అయ్యేంతవరకు వసూలు చేసుకుంటూనే ఉంటాడు. పై వారి అండదండలు ఉంటాయి కాబట్టి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంటాడు.తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి ఓ పార్టీ వచ్చింది. ఆ పార్టీలో అత్యంత పెద్ద నాయకురాలికి అప్పట్లో ఇతడు సన్నిహితుడుగా మారిపోయాడు. గడచిన పది సంవత్సరాలు దర్జాగా దందా సాగించాడు. పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారిపోవడంతో.. ఒక్కసారిగా తన ప్లేట్ ఫిరాయించాడు. ప్రభుత్వంలో అత్యంత కీలకంగా ఉన్న వ్యక్తికి దగ్గరయ్యాడు. తన దగ్గర ఉన్న నోట్ల కట్టలు విసిరేశాడు. అత్యంత కీలకమైన పోలీస్ శాఖలోకి అడుగు పెట్టాడు. బదిలీలు, పదోన్నతులు, సెటిల్మెంట్లు.. ఇలా ఇష్టానుసారంగా చేయడం మొదలుపెట్టాడు. కొందరు డిసిపిలతో హైదరాబాద్ ఏరియాలో ల్యాండ్ సెటిల్మెంట్లు, స్పా సెంటర్లలో వసూళ్లు, క్లబ్బులలో పేకాట శిబిరాలు, పబ్బులలో అసాంఘిక కార్యకలాపాలు.. ఇలా డబ్బుల వసూలుకు అవకాశం ఉన్న ఏ విభాగాన్ని కూడా అతడు వదిలిపెట్టడం లేదు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం అనేది అత్యంత కీలకమైనది. ఇది తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికే దిక్సూచి లాంటిది. ఇక్కడ ప్రపంచ స్థాయి కర్మాగారాలు, ప్రపంచ స్థాయి కంపెనీలు ఉన్నాయి. ఇవన్నీ కూడా సక్రమంగా సాగాలి అంటే శాంతిభద్రతలు అవసరం.శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వాలు



రాజీ పడితే ఆ ప్రభావం రాష్ట్ర ప్రగతి మీద పడుతుంది. కానీ ఆ విషయాన్ని ఆ ప్రైవేట్ వ్యక్తి పూర్తిగా మర్చిపోయాడు.. పోలీసులతో అంట కాగుతూ దందాలకు పాల్పడుతున్నాడు. డీసీపీ లతో హైదరాబాద్ శివారు ప్రాంతాలలో ల్యాండ్ సెటిల్మెంట్లు చేస్తున్నాడు. పబ్బులు, క్లబ్బులలో గబ్బు యవరాలకు పాల్పడుతున్నాడు. వాటి ద్వారా దండిగా సంపాదిస్తున్నాడు. అయితే ఇతడు ప్రభుత్వంలోని పెద్దకు కీలకంగా ఉండడంతో ఎవరు ఏమీ అనలేకపోతున్నారు. ఇతడి ఆగడాలు ఇటీవల కాలంలో మరింత శృతిమించిపోయాయి. దీంతో ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి నివేదిక ఇచ్చాయి. అయితే దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? ఆ షాడో వ్యక్తిని ఏం చేస్తుందనేది? చూడాల్సి ఉంది. ఒకవేళ చర్యలు తీసుకోకపోతే.. అతడు చేస్తున్న ఆగడాలను అలానే చూస్తూ ఉండిపోతే దాని పర్యవసనాలు కూడా తీవ్రంగానే ఉంటాయి.

# రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com